ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 06.06.2025 సమయం 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు సుమారు వెయ్యి కోట్ల రూపాయల విలువైన వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు.
2. నూతన విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్న నేపథ్యంలో పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచేందుకు విద్యాశాఖ 'బడిబాట' కార్యక్రమాన్ని ఈ రోజు ప్రారంభించింది.
3. రాష్ట్ర క్యాబినెట్ సమావేశాలు ఇకపై నెలకు రెండు సార్లు నిర్వహించాలని మంత్రి మండలి నిర్ణయం తీసుకుంది.
4. భారతీయ రిజర్వ్ బ్యాంక్ కు చెందిన ద్రవ్యపరపతి విధాన కమిటీ రెపో రేటును వరసగా మూడో సారి 50 బేసిస్ పాయింట్లు తగ్గిస్తూ నిర్ణయం తీసుకుంది

**ముఖ్యమంత్రి పర్యటన**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ రోజు వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. మొత్తం రూ.1051.45 కోట్ల రూపాయల విలువైన పనులు ఈ సందర్భంగా ప్రారంభమవుతాయి. ఈ పనుల్లో భాగంగా , తుర్కపల్లి మండలంలోని గంధమల్లలో సుమారుగా 574 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న రిజర్వాయర్‌కు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం ఏర్పాటు చేయనున్న బహిరంగ సభలో పాల్గొని ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా పోలీసులు ముందుజాగ్రత్తగా పలువురిని అరెస్టు చేశారు. మాజీ సర్పంచులకు పెండింగ్ బిల్లులు చెల్లించాలని , లంబాడీలకు సీఎం పదవి

ఇవ్వాలని నిరసనకు పిలుపునిచ్చిన నేపథ్యంలో జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఉదయం నుంచి ముందస్తు అరెస్టులు జరుగుతున్నాయి. రాయగిరి , వలిగొండలో RRR బాధితులను కూడా పోలీసులు అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

**పిటిసి, యాదాద్రి భువనగిరి**

**బడిబాట**

నూతన విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్న నేపథ్యంలో రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు కార్యక్రమాన్ని పెంచేందుకు విద్యాశాఖ 'బడిబాట' కార్యక్రమాన్ని ఈ రోజు ప్రారంభించింది. ఈ నెల 19 వరకు ఈ కార్యక్రమం జరుగుతుంది. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెళ్తున్నట్లు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా విద్యా శాఖ అధికారిణి విజయ కుమారి ఆకాశవాణికి తెలిపారు.

**సౌండ్ బైట్: మల్కాజిగిరి జిల్లా విద్యా శాఖ అధికారిణి విజయ కుమారి**

నల్గొండ జిల్లాలో బడి బాట కార్యక్రమంలో బడి ఈడు పిల్లలను గుర్తించడంతో పాటు , ఇంటింటి ప్రచారం నిర్వహించి ప్రభుత్వ పాఠశాలల గురించి తల్లిదండ్రులకు వివరిస్తామని జిల్లా విద్యాశాఖాధికారి భిక్షపతి అన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని , తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని నిర్మల్ జిల్లా విద్యాధికారి రామారావు అన్నారు.

రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా535 ప్రభుత్వ పాఠశాలల్లో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం చేపట్టారు.

జోగులాంబ గద్వాల జిల్లాలో 19వ తేదీ వరకు అమ్మ ఆదర్శ కమిటీలు , ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల బాగాస్వామ్యంతో విజయవంతం చేసేలా జిల్లా విద్యాధికారులు కార్యచరణ

రూపొందించారు.  ఈ నెల 19వ తేదీ వరకు అమ్మ ఆదర్శం కమిటీలు      ,  ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల బాగాస్వామ్యంతో విజయవంతం చేసేలా కార్యచరణ రూపొందించారు. 13 మండలాల పరిధిలో మొత్తం 490 ప్రభుత్వ పాఠశాలలోనూ చేపట్టారు.

**మేడ్చల్, నల్గొండ, రాజన్న సిరిసిల్ల, నిర్మల్, గద్వాల పీటీసీ**

**క్యాబినెట్ సమావేశాలు**

రాష్ట్ర క్యాబినెట్ సమావేశాలు ఇకపై నెలకు రెండు సార్లు నిర్వహించాలని మంత్రి మండలి నిర్ణయం తీసుకుంది. 15 రోజులకోసారి ఈ సమావేశాన్ని ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. విధాన నిర్ణయాల్లో జాప్యాన్ని నివారించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారు. ప్రతి నెల మొదటి, మూడో శనివారం క్యాబినెట్ భేటీ జరగనుంది.

**డెస్క్**

**ఎర్త్ సైన్సెస్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయానికి మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీగా పేరు మార్చేందుకు మంత్రి మండలి తీర్మానం చేయడంపై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. ఇప్పటికే మైనింగ్ కళాశాలను అప్ గ్రేడ్ చేస్తూ విశ్వవిద్యాలయంగా మార్చింది.

**PTC- B.KGM**

**MODI 11 YEARS:**

సేవ,  సుపరిపాలన,  పేదల సంక్షేమం అనే ప్రధాన సూత్రాలతో గత దశాబ్ద కాలంగా దేశం అద్భుత పరివర్తనను సాధించింది. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన వినూత్న కార్యక్రమాలు        , సంస్కరణలు దేశ రూపురేఖలనే మార్చేశాయి. కేంద్ర ప్రభుత్వం గత 11 ఏళ్ళుగా వివిధ రంగాలలో సాధించిన ప్రగతిపై ఆకాశవాణి వార్తా విభాగం ఒక ప్రత్యేక నివేదికను శ్రోతలకు

అందిస్తోంది. దేశం గర్వించదగ్గ నాగరికత , సాంస్కృతిక వారసత్వ పరిరక్షణపై ఈ రోజు దృష్టి సారిద్దాం.

**వాయిస్ కాస్ట్**

ఇప్పుడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన పర్యావరణ శాస్త్రం అధ్యాపకులు జి. వెంకటేశ్వర్లు తన అభిప్రాయాన్ని ఆకాశవాణికి తెలియజేశారు.

**(Soundbyte) - జి. వెంకటేశ్వర్లు**

నల్గొండకు చెందిన సంస్కృత పండితులు ఆచార్య డాక్టర్ శివ స్పందన విందాం.

**(Soundbyte) – ఆచార్య డాక్టర్. శివ**

**NRT**

UNESCO ప్రపంచ వారసత్వ జాబితాలో మన దేశ ఉనికి విస్తరించింది. మన పండుగలు మొదలు, యోగా, సంగీతం, కళల వరకు - మన సంస్కృతిని ఇప్పుడు అనేక దేశాలు గౌరవిస్తున్నాయి. ఇప్పుడు దేశ ఘన సంస్కృతి స్వదేశంతోపాటూ , ప్రపంచం అంతటా ప్రకాశిస్తోంది.

**-----Desk**

**BREAK**

ఆకాశవాణి ప్రాంతీయ వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

**ఆకాశవాణి**

డిజిటల్ రికార్డుల నిర్వహణపై ఆకాశవాణి అధికారులు దృష్టి కేంద్రీకరించాలని కేంద్ర సమాచార, ప్రసార శాఖ సంయుక్త కార్యదర్శి ప్రితుల్ కుమార్ దిశానిర్దేశం చేశారు. ఆయన ఈ ఉదయం ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రాన్ని సందర్శించి , వివిధ కార్యకలాపాలను సమీక్షించారు. డిజిటల్ ఇండియా సదుపాయాలను మరింత సమర్థవంతంగా వినియోగించుకోవాలని

సూచించారు. జోనల్ హెడ్ హరి సింగ్ , కార్యక్రమ విభాగ అధిపతి ఎస్. రమేష్ , ప్రాంతీయ వార్తావిభాగం అధిపతి ఎంఎస్ మహేష్ , పలువురు ఉన్నతాధికారులతో సంయుక్త కార్యదర్శి సమీక్షించారు.

**ఎంఎస్ఎల్**

**యోగా**

అంతర్జాతీయ యోగ దినోత్సవం దశాబ్ది ఉత్సవాలలో భాగంగా కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ ఆవరణలో ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో యోగ అవగాహన , సాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ విక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆరోగ్యకరమైన జీవితం కోసం యోగను నిత్య జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు.

**కామారెడ్డి, పీటీసీ**

**RBI RATE CUT**

భారతీయ రిజర్వ్ బ్యాంక్ ఈరోజు ద్వైమాసిక ద్రవ్య పరపతి విధానాన్ని ప్రకటించింది. 50 బేసిస్ పాయింట్లు తగ్గిస్తూ ప్రస్తుతం 6 శాతం ఉన్న రెపోరేట్ ను 5.5 శాతానికి తగ్గించింది. ఆర్థిక వృద్ధికి సహకరించేందుకు వీలుగా బ్యాంకులకు ద్రవ్యోల్బణాన్ని అధిగమించేందుకు రుణాలు ఇచ్చేందుకు బ్యాంకుల వద్ద నగదు పెరిగేందుకు వీలుగా వరుసగా మూడోసారి రెపోరేట్ ను తగ్గించింది. క్యాష్ రిజర్వ్ రేషియో కూడా 100 బేసిస్ పాయింట్లు తగ్గించింది.

**NSD**

**సూర్యఘర్**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 11 ఏళ్ల పాలనలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు జనహితంగా ఉండటంతో పాటు దేశ ప్రగతికి దోహదం చేస్తున్నాయని రాష్ట్రంలో వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

జూలూరుపాడుకు చెందిన చిలుకూరి రమేష్ సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన కింద తాను పొందుతున్న ప్రయోజనాల గురించి ఆకాశవాణి ప్రతినిధి హరికృష్ణకు వివరించారు.

**సౌండ్ బైట్: చిలుకూరి రమేష్**

**భద్రాద్రి కొత్తగూడెం**

**బక్రీద్**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో బక్రీద్ పండగ సందర్భంగా శాంతి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. వరంగల్ పోలీస్ కమిషనర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వివిధ మతాలకు ప్రతినిధులు , ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ బక్రీద్ పండుగ సందర్భంగా ప్రభుత్వ పరంగా పూర్తి ఏర్పాట్లు చేశామన్నారు. ముఖ్యంగా పోలీస్ బందోబస్తు నిర్వహణకు తీసుకోవాల్సిన కార్యచరణ ప్రణాళికపై చర్చించామని తెలిపారు.

**పీటీసీ, వరంగల్**

**వాతావరణం**

రాగల 24 గంటల్లో రాష్ట్రంలో అక్కడక్కడా తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ విభాగం తెలిపింది. వివిధ జిల్లాల్లో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని అంచనా వేసింది. జగిత్యాల, భద్రాద్రి కొత్తగూడెం , రాజన్న సిరిసిల్ల , ఖమ్మం, నల్గొండ, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి తదితర జిల్లాలకు పసుపు రంగు హెచ్చరిక జారీ చేసింది.

**పీఎస్**

**ఎండ్**

ఆకాశవాణి వార్తలు సమాప్తం. తిరిగి సాయంత్రం 6 గంటల 10 నిమిషాలకు ప్రాంతీయ వార్తలు వింటారు.